


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 51 | సోమవారం 3 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... ఎమ్మెల్సీ రేసులో... సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు...!?

- త్వరలో రాష్ట్రంలో జరిగే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో నంద్యాల జిల్లా వాల్మీకులకు అవకాశం
- రాజకీయంలో చురుగ్గా పాల్గొంటున్న మహేష్ నాయుడు
- స్వతంత్ర అభ్యర్థి నుంచి రాష్ట్రస్థాయి రాజకీయాల వరకు ప్రత్యేక స్థానం
- రాయలసీమ ప్రాంతంలో రాజకీయాల పౌరుషంగా యువ నాయకత్వం మహేష్ నాయుడు రాజకీయం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి వవరించెనా

నంద్యాల ఆగస్టు 2 వార్త సాక్ష్యం

రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు రాజకీయాలు పౌరుషంతో కొనసాగించేవారు ప్రస్తుతం సమాజంలో తాజా రాజకీయాల పరిణామాల దృశ్య నువ్వా నేనా అంటూ పోటీ పడుతున్న నేపథ్యంలో అన్ని సామాజిక వర్గాల నాయకులకు సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం పనిచేసిన నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని చెప్పవచ్చు ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో టిడిపి పార్టీలో కీలక మైన నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసం కష్టపడే వారికే రాష్ట్రవ్యాప్త పదవుల్లో మంచి అవకాశం కల్పిస్తున్నారు ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం వనములపాడు గ్రామానికి చెందిన మహేష్ నాయుడు కు... రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగబోయే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో ప్రస్తుత సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న మహేష్ నాయుడు ఎమ్మెల్సీ రేసులో ఉన్నట్లు ఆ నియోజకవర్గ ప్రజల్లో గుసగుసలు మొదలయ్యాయి స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయంలో అడుగుపెట్టిన మహేష్ నాయుడు నేటి వరకు ఎవ్వరికి తలవంచని నాయకత్వంగా ముందుకు వెళ్తున్నారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న తాజా రాజకీయాల పరిణామాల దృశ్య రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నామినేటెడ్ పదవుల్లో ఉత్సాహంగా పార్టీ కోసం పనిచేసే యువనాయకత్వానికే రాజకీయ బాధ్యతలు అప్పగించాలనే ఆశయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నిలిచిందని చెప్పవచ్చు రాష్ట్రంలో యువతకు రాజకీయంగా పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి నంద్యాల జిల్లాలో వాల్మీకి సామాజిక వర్గంలో మహేష్ నాయుడు కు రాజకీయంగా పెద్దపట్టున్న నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు నిలిచింది





ఒకప్పుడు మహేష్ నాయుడు రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో కొంతమంది ప్రధ్యార్థులను ఎదిరించి స్థానిక మాజీ మంత్రివర్యులను మాజీ ఎమ్మెల్యేలను సైతం లెక్క చేయలేదు మహేష్ నాయుడు రాజకీయంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని చెప్పవచ్చు ఆయన ఓటు వినియోగించు కునేందుకు భారీ పోలీసు బలగాల మధ్య ఓటు వేసిన ఏకైక నాయకుడు మహేష్ నాయుడు అని చెప్పవచ్చు ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న మహేష్ నాయకుడుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి నంద్యాల జిల్లాకు వరిస్తుందా లేదా అనే విషయాన్ని వేచి చూద్దాం..! రాయలసీమ పౌరుషాల రాజకీయాలలో అనగబడిన పేద సామాజిక వర్గాలకు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ పాలకులు పెద్దపీట వేస్తారా లేక.. వాల్మీకి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ రేస్ లో ఉన్న మహేష్ నాయుడు కు ఈ పదవి కట్టబెడతారా అనే విషయాన్ని వేచి చూద్దాం..!

## ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో...

## దైవాన్ని తలపించే విధంగా డీఎస్పీ రామాంజి నాయక్ సేవలు...!







- శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, ఇంటి దైవం మారెమ్మ తల్లి ఆశీస్సులతో విధి నిర్వహణ
- విధి నిర్వహణలో ఎవ్వరికి తలవంచని డీఎస్పీ రామంజి నాయక్
- ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అన్ని చాలెంజ్ కేసులే
- దేశ ప్రధాని నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రుల వరకు అన్ని సభలు విజయవంతం
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం తమ కర్తవ్యం
- పోలీస్ శాఖలో ప్రత్యేక గౌరవం దక్కించుకున్న ఆత్మకూరు డిఎస్పి
- ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి
- ఆత్మకూరు డివిజన్ ప్రజలకు పోలీస్ శాఖలో ప్రత్యేక సమస్యల పరిష్కారశీ
- అవినీతికి తలవంచని మచ్చలేని అధికారి
- నిజాయితీకి మారుపేరు ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్,

ఆత్మకూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

ప్రతిరోజు మనం దేవుని చూడాలంటే.. దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మన కష్టసుఖాలు ఆ దేవుని ముందర మొరపెట్టుకుంటాం... అయినా మనకు భగవంతుడి రూపంలో మనిషే ఉంటూ ఎంత పెద్ద సమస్యలు వచ్చినా మనము ఆ అధికారి దగ్గరికి వెళితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అనే ఆశయంతో ముందుకు వెళ్తాం.. దైవాన్ని తలపించే సేవలు కొందరి అధికారులకు మాత్రమే వరిస్తుంది ఇంటి దైవం కోసం.. గ్రామ ప్రజలకు ప్రత్యేక దేవాలయాన్ని కట్టించి... మల్లన్న సేవలో.. ఉంటూ.. పేద ప్రజలకు సమస్యల పరిష్కారానికి అధికారి రూపంలో పోలీస్ శాఖలో ఎన్నో సేవలు అందిస్తున్న ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ సేవలపై ప్రత్యేక కథనం...

నంద్యాల జిల్లా ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ ఆర్. రామంజి నాయక్ తనదైన శైలిలో పోలీస్ శాఖలో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకున్నారు ఎవరు చెప్పినా కేసుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అంటాడు ఉన్నది ఉన్నట్లు చెప్పడమే ఆ అధికారి నైజం.. అవినీతికి తలవంచని మచ్చలేని అధికారి మంచితనానికి మారుపేరు.. ఒక వ్యక్తిని నమ్మాడు అంటే.. ఆ వ్యక్తి కోసం ఎంతవరకు అయినా అండగా ఉంటాడు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో అన్ని చాలెంజ్ కేసులని సేదించాడు విధి నిర్వహణలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈరోజు వరకు ఆ అధికారికి ప్రత్యేక స్థానం దక్కిందని చెప్పవచ్చు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎంత పెద్ద సమస్యలు వచ్చినా సమ రహస్యంగా పరిష్కరించే విధంగా పోలీస్ సేవలు అందిస్తున్నాడు విధి నిర్వహణలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు దేశ ప్రధాని నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రుల వరకు అన్ని సభలను విజయవంతంగా కొనసాగించాడు 2024 సంవత్సరంలో ఆత్మకూరు ప్రాంతంలో మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కార్యక్రమాన్ని భారీ పోలీసు బందోబస్తు మధ్య విజయవంతంగా కొనసాగించాడు శ్రీశైల పుణ్యక్షేత్రానికి రాష్ట్రపతి మూర్మా ద్రౌపతి, దేశ ప్రధాని, నరేంద్ర మోడీ పర్యటనల సైతం విజయవంతం చేశాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి సంవత్సరం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం వచ్చే కార్యక్రమాలతో పాటు ప్రజల కోసం పెట్టే పెద్ద



సభలను విజయవంతం చేశాడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో ప్రతి సభను విజయవంతం చేసిన చరిత్ర ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ కే దక్కిందని చెప్పవచ్చు ప్రస్తుతం విధి నిర్వహణలో ఉంటూ కేసులలో రాజీ పడే ప్రసక్తే లేదంటూ తన విధి నిర్వహణ కొనసాగిస్తున్నాడు ఈ నేపథ్యంలోనే శాంతి భద్రతలు కాపాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన సమస్యలకు పరిష్కార మార్గం చూపుతూ పోలీస్ శాఖలో తనదైన శైలిలో ప్రత్యేక స్థానం దక్కించుకొని దైవాన్ని తలపించే సేవలు ఆత్మకూరు,నందికొట్కూరు ప్రాంత ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలపై ప్రజల మన్ననాలు పొందుతున్నారు

## మార్కాపురంలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయండి

-రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు




నంద్యాల ఆగస్టు 2 వార్త సాక్ష్యం

సెప్టెంబర్ 6న మార్కాపురం జిల్లాలో జరిగే మాలల సభను జయప్రదం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగ సంఘ అధ్యక్షులు అశోక్ బాబు పేర్కొన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూ దళితుల మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, పెరిగిన జనాభా అనుగుణంగా ఎస్సీ ల రిజర్వేషన్ 20% శాతం పెంచాలని , దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ హోదా ఇవ్వాలని, ప్రైవేట్ రంగాల్లో ఎస్సీలకు, ఎస్టీలకు ,రిజర్వేషన్ అమలు చేయాలని మార్కాపురంలో పెద్ద ఎత్తున మార్కాపురం జిల్లా మాలలు జేఏసీ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ,ఈ కార్యక్రమానికి మార్కాపురం జిల్లాలోని మాలలు, దళితులు అందరూ కదిలి రావాలని అశోబాబు మీడియా సమక్షంలో తెలియజేశారు., ఈ సమావేశంలో మాలల జేఏసీ జిల్లా అధ్యక్షులు మాలపోలు సంతకుమార్, మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపనపబోయిన సామ్యూల్, ప్రధాన కార్యదర్శి మంచా సాయి ,గౌరవ అధ్యక్షుడు జనుమాల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాను, ట్రెజరర్ కొండ్రు పిచ్చయ్య వెంకట స్వామి, మాలల జె.ఎ.సి రాష్ట్ర లీగల్ అడ్వైజర్ బాల నారాయణ, మాలల జెఎసి రాష్ట్ర నాయకులు కేడం విశ్వనాథం, మెండెం లక్మయ్యా, తప్పేట్ల శ్రీను, పెరికె జయరావ్, యెలిసెల కోటేశ్వరరావు, అంబడిపూడి చిన్న రామాంజనేయులు, కూకట్లపల్లి అబ్బన్న, టీచర్ మోజేష్, దార్ల సురేష్, దార్ల అశోక్, యమ.శంకర్, శ్రీధర్ల రమేష్ బాబు, గుల్ల విజయ్, సిరిపల్లె వరప్రసాద్, గౌరవ సలహాదారుడు ,పరదేశి రాజశేఖర్, కల్వకురి శాంతరాజు, కొటికల బాలబాదుర్ల, జనుమాల సుభాష్, కోలనిడి బాలు తదితర మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

VARTHAA SAKSHAMU
వార్త సాక్షం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులు







నంద్యాల ఆగష్టు2 వార్త సాక్ష్యం

నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఒక అపూర్వమైన, సందడి వాతావరణం నెలకొంది. స్నేహితుల దినోత్సవం (ఫ్రెండ్‌షిప్‌డే) పురస్కరించుకుని పలువురు చిన్నారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుఎన్ఎండి ఫరూక్ ని, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ సుమర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా చిన్నారులంతా మంత్రి ఫరూక్ కు , యువ నాయకుడు ఫయాజ్ కు ఉత్సాహం గా ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎంతో ఆప్యా యంగా వారి చేతికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లను కట్టారు.మంత్రి ఫరూక్ చిన్నారులతో కాసేపు సరదాగా గడుపుతూ, వారిని పేరుపేరునా పలకరించి ముచ్చటించారు. తనపై చూపిన ప్రేమాభిమానాలకు చిన్నారులకు ధన్యవాదాలు తెలుపుతూ, వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆశీస్సులు అందజేశారు.

# మహిళలు, విద్యార్థినిల రక్షణ కు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



-పాములపాడు ఏఎస్ఐ షేక్ నూర్ మహమ్మద్

పాములపాడు ఆగస్టు,2 వార్త సాక్ష్యం

ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ " శక్తి యాప్ టీం " ఆధ్వర్యంలో ఆదివారం పాములపాడు మండల కేంద్రంలో బాలికల వసతి సంక్షేమ గృహంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్.రామాంజి నాయక్ ఆత్మకూరు రూరల్ సీఐ ఎం.సురేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు " శక్తీ టీం " సిబ్బంది పాములపాడు ఏఎస్ఐ- షేక్.నూర్ అహమ్మద్, డబ్ల్యూహెచ్ జి సుప్రియ ల ఆధ్వర్యంలో పాములపాడు ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.అనిత విజయ కుమారి అధ్యక్షతన " శక్తీ యాప్ పై అవగాహన కల్పించారు ఇందులో భాగంగా మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి, మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి వివరిస్తూ , మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి, బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని అన్నారు. ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్, ఏపీకె. ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ పేరెంట్స్, లేక మీకు సెల్ ఫోన్ వాట్సప్ లకు ఎవరైనా లింక్ మెసేజ్లు పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ, వాటి ద్వారా జరిగే ఆర్థిక నష్టాలను గురించి విద్యార్థులకు వివరించారు , వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లలలో శక్తీ యాప్ డౌన్ లోడ్ చేసుకొని అత్యవసర సమయాలలో శక్తీ యాప్ ను ఎలా వాడాలి, దానీ ఉపయోగాల గురించి తెలుపడమే కాకుండా మీరు మంచి క్రమశిక్షణ తో మెలుగుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను "ఈవిటీజింగ్ " పేరుతో ఎవరైనా ఆకతాయిలు అల్లరి పట్టించడం లాంటివి చేస్తే ఏ మాత్రం అధైర్య పడకుండా మీకు రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తీ యాప్ ను ఉపయోగించి 112 కు గానీ, 1098 కి గానీ ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అని అవగాహన కల్పించారు. చదువు మీద ధ్యాస పెట్టి బాగా కష్టపడి చదివి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని. చదువు ఒక్కటే మిమ్మల్ని సమాజంలో గౌరవాన్ని, మర్యాదను, హుందాతనాన్ని తీసుకొచ్చి మీ తలరాతలను మార్చేది చదువు ఒక్కటే అని అన్నారు. అదేవిధంగా మీ ఇంట్లోని మీ పేరెంట్స్ మోటార్ సైకిళ్లను నడిపే టప్పుడు ఖచ్చితంగా తలకు రక్షణగా " హెల్మెట్ " పెట్టుకొని ప్రయాణం చేయాలని హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవ్వరూ కూడా, మీ ఇంట్లోని వారు నాన్న, అన్నా, బాబాయి, మేనమామలు ఎవ్వరైనా సరే మద్యం త్రాగి వాహనాలను నడపవద్దని చెప్పమని సూచిస్తూ, త్రాగి వాహనం నడిపితే కోర్టు వారు 10 వేల రూపాయలు ఫైన్ లేదా జైలు శిక్ష ను విధిస్తారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి రైతులకు సాగునీరు విడుదల చేయాలి

-సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు

నందికొట్కూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

శ్రీశైలం రిజర్వాయర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నీటిమట్టం ప్రస్తుతం 850. అడుగులు దాదాపు నిండి నీరు.నిల్వలు ఉన్నాయి అందువల్ల తక్షణమే పోతిరెడ్డిపాడు గేట్లుఎత్తి. అలాగే. మల్యాల అందరినీవా ఎత్తిపోతల పథకం నాగటూరు ఫేస్ వన్ ఫేస్ టు జూపాడు బంగ్లా వేస్ 1 పేస్టు లింగాల చెలిమిళ్ళ ఇస్కాల ఎర్రమట్టం మాడుగుల ముసలమడుగు ఎత్తిపోతల పథకం కెసి. కెనాల్కు కింద ముచ్చుమరి ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా రాయలసీమ రైతుల పంటలను కాపాడాలని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ని డిమాండ్ చేశారు ఆదివారం పట్టణంలోని నందికొట్కూరు సిపిఐ( ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ వినోద్ మిశ్రా కార్యాలయంలో. ముఖ్య కార్యకర్తలు రైతులతో.సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు. ప్రస్తుత నీటిమట్టం 848 కాగాఈరోజు రాత్రికి దాదాపుగా 851 అడుగులకు నీటిమట్టం చేరే అవకాశం ఉన్నందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖ అధికారులు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గేట్లు ఎత్తి రాయలసీమ రైతులను ఆదుకోవాలని.



ఇప్పటికే రైతులు ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసి పూర్తిగా నష్టపోవడం జరిగిందని అనేక గ్రామాల్లో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనికి తోడు ఖరీఫ్ లో పంటలు వేసి 50 రోజులు కావస్తున్న ఎల్ నీనో ప్రభావం వల్ల.వాన మేఘాలు వర్షం పడే సూచనలేక అనేకమంది రైతులు పంటలను దున్నిస్తున్నారని కనీసం ఎత్తిపోతల పథకాల ద్వారా మచ్చుమరి కేసు కెనాల్ కింద ఉన్నటువంటి రైతులు ఎత్తిపోతల పథకాల ద్వారా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ జిల్లాలకు త్రాగు సాగునీరు అందుతుందని తక్షణమే ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకొని నీటిని విడుదల చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులు. ఎమ్మెల్యే. ఎంపీ.జోక్యం చేసుకొని నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాటేపోగు సోమన్న నాయకులు మహబూబ్ బాషా రైతు సంఘం నాయకులు. నాగరాజు కృష్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆర్థిక సహాయం లో.. సరిలేరు నీకెవ్వరు...!

-ఎంత ఎదిగిన... అందరివాడు
-సమాజ సేవ కోసం పాటుపడే ఆపద్బాంధవుడు
-ఆత్మకూరు ప్రాంతంలో ప్రజాసేవకు నిదర్శనం
-అన్ని ఉన్న అందరితో కలిసిమెలిసి ఉండడమే ఆశయం
-నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి భరోసా కల్పించడమే లక్ష్యం
-సమాజ సేవకు భరోసా... పేద ప్రజల ఆర్థిక సహాయానికి పెద్ద భరోసా
-ఎవ్వరికి అదరడు... బెదరడు
-ఆత్మకూరు రియల్ ఎస్టేట్ ప్రముఖ వ్యాపారవేత ఆకుల సలాం భాష సేవలపై ప్రత్యేక కథనం





ఆత్మకూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

మానవ జీవితంలో ప్రతి మనిషి ఏదో ఒకటి సాధించాలనే పట్టుదల ఆశయం కొందరికే, ఉండి ఉంటుంది, నిజజీవితంలో ప్రతి మనిషి తోటి మనిషికి సహాయం చేయాలనే మంచి మనసు ఉండడం అది కొందరికే సాధ్యమవుతుంది ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలకు నేను ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ వెంటనే ఆ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష సేవలపై పాఠకులకు ప్రత్యేక కథనం... సమాజంలో ఎంత ఎదిగిన.. అందరూ మనవాళ్లే అంటూ నవ్వుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, నోటి మాటలో మంచితనం చూపిస్తూ సమాజ సేవ కోసం పాటుపడుతున్న ఆకుల సలాం భాష అని చెప్పవచ్చు గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ కాలనీలో ఓ డ్రైవరు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబ సమస్యలు తెలుసుకున్న ఆకుల సలాం భాష వెంటనే అక్కడికి వెళ్లి తమకు తోచినంత ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించి నేనున్నానంటూ భరోసా కల్పించాడు సేవ చేసే గుణం కొందరిలోనే ఉంటుంది అన్నదాత సుఖీభవ... అంటూ చెప్పిన మాటలు ఎంతో గొప్పగా వినిపిస్తాయి, పేదరికంలో నలుగుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన ఆకుల సలాం భాష సేవలకు సలాం అంటూ... ప్రజల మన్ననాలు పొందుతున్నాడు ఒకవైపు తన కుటుంబ జీవన కోసం పాటుపడుతూ మరో కుటుంబానికి సహాయం అందించాలని ఆశయంతో సమాజ సేవ కోసమే.. నేనున్నానంటూ ముందుకు వెళ్తున్నాడు ఆత్మకూరు ప్రాంత ప్రజలకు ఆపద్బాంధవుడిగా ఉంటూ ఏ కష్టం వచ్చినా నేను భరోసా కల్పిస్తానని పేదరిక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే గొప్ప మనసున్న మహామనిషి ఆకుల సలాం భాష అని చెప్పవచ్చు సమాజం కోసం ప్రతిరోజు ఏదో ఒకచోట సేవా కార్యక్రమాలు చేస్తూ.. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వివాహ వేడుకలు జరపకలేని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పెళ్లికి కావాల్సిన సామ్రాకి అందిస్తూ సమాజసేవే ఆశయం అంటూ ముందుకు అడుగులు వేస్తున్నాడు నేటి ప్రపంచంలో పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేస్తే ఈ సమాజంలో పేదవాడ అనే వాడే ఉండడు అయితే నేను సంపాదించిన దాంట్లో కచ్చితంగా పేదవాడికి ఆర్థిక సహాయం అందించడంలో సరిలేరు నీకెవ్వరు అంటూ ముందుకు దూసుకెళ్తున్న ఆకుల సలాం భాష సేవలపై ఎంత ఎదిగిన... అందరివాడు మన సలాం భాష అంటూ సలాం కొడుతున్న పేద ప్రజలకు ఆపద్బాంధవుడిగా నిలిచాడు

వార్త సాక్ష్యం
సోమవారం 3 ఆగస్టు 2026

# కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై వెలుగుబంటి హల్ చల్...!

-ఎర్రగుడూరు సమీపంలో జమ్మి చెట్టు ప్రాంతంలో ఎలుగుబంటి దర్శనం
-పంట పొలాలలో రైతులు గట్టిగా కేకలు వేయడంతో రోడ్డు దాట లేకపోయినా ఎలుగుబంటి
-జాతీయ రహదారిపై వాహనాలకు అడ్డు రావడంతో భయాందోళనకు గురైన ద్విచక్ర వాహనదారులు



ఆత్మకూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

నల్లమల అడవి ప్రాంతానికి అతి సమీపంలోని జాతీయ రహదారి ఉండడంతో ఆదివారం ఓ ఎలుగుబంటి కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై వాహనాలకు అడ్డుగా నిలిచిన ఓ ఎలుగుబంటి ద్విచక్ర వాహనాదారులకు వణుకు పుట్టించింది పాములపాడు మండలం ఎర్ర గూడూరు గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు సమీపంలో ఓ ఎలుగుబంటి జాతీయ రహదారిని దాటే ప్రయత్నం చేసింది రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు పంట పొలాలలో ఉన్న కూలీలు పెద్ద ఎత్తున కేకలు వేయడంతో వెంటనే ఆ ఎలుగుబంటి మళ్లీ తిరిగి అడవిలోకి వెళ్లిపోయింది రాత్రివేళ సమయంలో ఎలుగుబంట్లు జాతీయ రహదారిపైకి వస్తే ద్విచక్ర వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు రోడ్డు దాటుతున్న ఈ ఎలుగుబంటి వీడియోలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి అటవీశాఖ అధికారులు రాత్రివేళ సమయంలో

# ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా గోవిందస్వామి నాయక్



నంద్యాల ఆగస్టు 2 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గోవిదస్వామి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కర్నూలు జిల్లా కార్యదర్శి డా. కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రాధమిక సభ్యుల సమావేశాన్ని జరిగింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ హాజరయ్యారు. సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె. నాగరాజు, కార్యదర్శి జి.హుసేన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కె. తేజమోహన్, కోశాధికారిగా ఆనందరావు, మహిళా కార్యదర్శిగా డా.కె.శోభారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వి.ఎం.వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. అధ్యక్షులు గోవిందస్వామి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ సమావేశం లో పి. బాలచంద్రుడు, అజయ్ చౌదరి, రఘనాథ్ రెడ్డి, నాగేశ్వరరావు, కరీముల్లా, కొండారెడ్డి, సుకుమార్, మద్దిలేటిస్వామి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన షేక్ నూర్ మహమ్మద్





-ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామంజి నాయక్
-రూరల్ సర్కిల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి
-పాములపాడు ఎస్ఐ తిరుపాలును మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎస్ఐ
-పోలీస్ శాఖలో ఉన్నత పదోన్నతులు రావడం హర్షం
-ప్రజలకు పోలీస్ శాఖలో మంచి సేవలు అందించడమే నా ఆశయం

ఆత్మకూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

పోలీస్ శాఖలో ఇటీవల కాలంలో నంద్యాల జిల్లాలో పదోన్నతులు పొందిన హెడ్ కానిస్టేబులకు , ఏఎస్ఐ గా, రాష్ట్ర పోలీస్ శాఖ అధికారి, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది పాములపాడు పోలీస్ స్టేషన్లో విధులకు హాజరైన షేక్. నూర్ మహమ్మద్, ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సురేష్ కుమార్ రెడ్డి పాములపాడు ఎస్ఐ, తిరుపాల్ ను మర్యాదపూర్వకంగా ఎస్ఐ షేక్ నూర్ మహమ్మద్ కలిశారు, ఈ సందర్భంగా ఆదివారం ఏఎస్ఐ మాట్లాడుతూ కష్టపడి చదివి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి ఉన్నత పదోన్నతులు పొందడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు పోలీస్ శాఖలో ప్రజలకు



సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు ఫిర్యాదుదారులకు సమన్వయం చేసే విధంగా నా సేవలు అందిస్తానని వివరించారు నాకు పదోన్నతి కల్పించిన పోలీస్ ఉన్నతాధికారులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఆత్మకూరు - నంద్యాల తిరిగే బస్సులు సమయాన్ని పాటించాలి

-ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సర్వీసులు పెంచాలి :సిపిఎం

ఆత్మకూరు ఆగస్టు 2 వార్త సాక్ష్యం

ఆత్మకూరు – నంద్యాల, నంద్యాల నుంచి ఆత్మకూరు తిరిగే బస్సులు సమయాన్ని పాటించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని, అదనంగా బస్సు సర్వీసులు పెంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ లు అన్నారు. ఆదివారం పట్టణంలో ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఆర్టీసీ సీఐ నాయక్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టింది. ఈ పథకం వల్ల ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పెరిగిందన్నారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేవు. ఆత్మకూరు నుంచి నంద్యాల తిరిగే బస్సులు సమయాన్ని పాటించడం లేదు. బస్సులన్నీ ఒకేసారి పోవడం ఒకేసారి రావడం మెజార్టీగా జరుగుతుందన్నారు. 80 మంది ప్రయాణికులు బస్సులు ఉంటే చాలు అనే కోణంలో చాలామంది డ్రైవర్స్ బస్సులను ఆపకుండా వెళుతున్నారు. చదువుకునే పిల్లలకు బడులకు పోయే పిల్లలకు వీటివల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు సాయంకాలము 5 గంటల నుంచి ఏడు గంటల వరకు నంద్యాలలో బస్సులు ఉండడం లేదు బస్సులన్నీ కూడా ఒకటేసారి మూడు నాలుగు బస్సులు వస్తున్నాయి ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు వందల మంది ప్రయాణికులు బస్టాండ్లో ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలేజీ పిల్లలు మహిళలు చాలా ఇబ్బందులు పడి నిరాశకు గురి అవుతున్నారు. నంద్యాల నుంచి ఆత్మకూరుకు సాయంకాలం బస్సులు సమయానికి నడిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



ఆత్మకూరు నుంచి నంద్యాలకు గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది అందుకు అనుగుణంగా అదనంగా బస్సులు పెంచాలి, నంద్యాల నుంచి ఆత్మకూరుకు ఎక్స్ ప్రెస్ బస్సులను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామ్ నాయక్, వీరన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్ 2 పంప్ హౌజ్ లను సందర్శించిన బీఆర్ఎస్





- మాజీ మంత్రి కొప్పుల , బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే గంగుల, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి

కరీంనగర్ :ఆగస్టు 2 వార్త సాక్ష్యం

సీఎం రేవంత్, మంత్రులు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని వ్యాఖ్య కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ముఖ్యమంత్రికి, మంత్రులకు కనీస అవగహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎంపీ వినోద్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రమణ మండిపడ్డారు. ప్రజల నుండి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న వ్యతిరేకత నుండి తప్పించుకునేందుకే కాంగ్రెస్ నాయకులు దొంగనాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం లింక్ 2 లోని పంప్ హౌస్ ల సందర్శనకు వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. స్థానిక మంత్రిగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ తెలిసి తెలియని మాటలు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్ 2 లో ఉన్న పంప్ హౌస్ ల సందర్శన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకత్వం నిర్వహించింది. ఈ సందర్శనకు మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రమణ తో సహా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి తో సహా మైత్రి గ్రూప్స్ చైర్మెన్ కొత్త జయపాల్ రెడ్డి వెళ్లారు. మొదటగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని కోటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ను పరిశీలించారు. ఆ తర్వాత పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చేరుకున్న వారికీ స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలుకగా, ఆక్కడి నుండి నందిమేడారం లోని కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆరోవ ప్యాకేజి డెలివరి సిస్టం ను సందర్శించారు. ఎల్లంపల్లి నుండి నంది పంప్ హౌస్ కు వస్తున్న గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ లోని గాయత్రీ పంప్ హౌస్ కు చేరుకొని, డెలివరి సిస్టం వద్ద నుండి వస్తున్న జలాలను పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కు కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అవగాహన లేదని మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎంపీ వినోద్, ఎమ్మెల్సీ రమణ అన్నారు. ఇప్పటి కాంగ్రెస్ నాయకులు, కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే అక్కడ ఉన్నట్టువంటి గుడి మాత్రమే అనుకుంటున్నారని ఎద్దేవా చేసారు. కేసిఆర్ కీర్తి ప్రతిష్టలను దెబ్బ తిసేందుకే, కాంగ్రెస్ నాయకులు కుట్ర పూరితంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పై తప్పు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రిగా ఉన్న అడ్లూరి, కనీస అవగహన లేకుండా, గ్రావీటి ద్వార నీళ్ళు వచ్చేవని మాట్లాడం విడ్డురంగా ఉందని తెలిపారు.